ఆదిలాబాద్ వార్త

అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,

బుధవారం 12, ఏప్రిల్ 2023 8 పేజీలు

నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న

## సీఎం కేసీఆర్



- నూతన సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

2 లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 36



జిల్లా సమీకృత కలెక్టరేట్ పనులను

# 'త్వరితగతిన' పూర్తి చేయాలి



మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వ సేవలన్ని ఒకే చోట అందించడం కోసం ప్రభుత్వం చేపట్టిన సమీకృత జిల్లా శాఖల, కార్యాలయాల సముదాయ భవన నిర్మాణాలలో భాగంగా జిల్లాలోని నస్పూర్ నిర్మితమవుతున్న భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు.

మోడీ కేసీఆర్...

# తోడు దొంగలు

2 లో

ఆదిలాబాద్ అభివృద్ధికి అడ్డుపడ్డ ద్రోహి కేసీఆర్



- దేశాన్ని మోడీ అమ్ముతుంటే రాష్ట్రాన్ని కేసీఆర్ అమ్ముతుండు
- కేసీఆర్ అవినీతిపై విచారణకు ఎందుకు ఆదేశించరు
- ప్రధాని మోడీని ప్రశ్నించిన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క...

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా పాదయాత్రలో భాగంగా ఈ రోజు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరితో కలిసి విలేకరులతో మాట్లాడారు ఈ నెల 14న శుక్రవారం రోజున మంచిర్యాలలో భారీ బహిరంగ సభ ఉంటుందని దీనికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరవుతారని ఆయన తెలిపారు. ప్రధాని మోడీ సిఎం కేసిఆర్ ఇద్దరూ తోడు దొంగలేనని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విమర్శించారు. క్రోని క్యాపిటలిస్టులకు దేశాన్ని కేసిర్ ప్రైవేట్ వ్యక్తులకు అమ్ముతున్నాడని ధ్వజమెత్తారు.

2 లో

# మహిళా విద్యకు మార్గదర్శకుడు మహాత్మా 'జ్యోతిబా పూలే'

2 లో

- మహాత్మాజ్యోతి బాపూలే సేవలు మరువలేనివి



- మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

నిర్మల్ నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త

మహాత్మాజ్యోతి బాపూలే సేవలు మరువ లేనివని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళ వారం జయంతిని పురస్కరించుకుని కలెక్టర్ కార్యా లయంలో మంత్రి జ్యోతి బాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు.

100 శాతం

2 లో

# పన్నుల వసూలు లక్ష్యాలను సాధించాలి

... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు



ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :

జిల్లాలోని మున్సిపల్ పరిధిలో నిర్దేశించిన పన్నుల వసూలు లక్ష్యాలను వందశాతం సాధించేలా అధికారులు కార్యచరణ రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.

రియల్ వ్యాపారి

2 లో...

# దారుణ హత్య





ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గద్దె రాగడిలో మంచిర్యాలకు చెందిన రియల్ వ్యాపారి నడిపెల్లి లక్ష్మీకాంతరావు(60) అనే వ్యక్తిని పలువురు గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారని పోలీసులు తెలిపారు.వివరాల్లోకి వెళితే 2019లో కూనారపు మల్లేష్ క్యాతనపల్లి శివారులో ప్లాట్‌ను మృతునికి అమ్మాడు.

# మోడీ కేసీఆర్ తోడు దొంగలు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త

**మొదటిపేజి తరువాయి :** రాష్ట్ర పునర్విభజన హామీల ఊసే ఎత్తకుండా ప్రధాని మోడీ హైదరాబాద్ వచ్చి రాజకీయ ప్రసంగం చేసి వెళ్లడం వల్ల ఎవరికి ప్రయోజనం కలిగిందని ప్రశ్నించారు. తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలన అత్యంత అవినీతిలో మునిగిందని మాట్లాడిన ప్రధాని మోడి ఎందుకు విచారణ ఆదేశించలేదని నిలదీశారు. "నువ్వు కొట్టినట్టు చేయ్ నేను ఏడ్చినట్టు చేస్తా" అని బిజేపి, బిఆర్ఎస్ పాలకులు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. సీఎం కేసిఆర్ మాయలో పడి ఎవరు కూడా బొగ్గు గనులను తీసుకోవద్దని సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికే హౌసింగ్ బోరున సంబంధించిన భూములు దిల్ సంస్థ కేటాయించిన భూములు సిఎం కేసిఆర్ విక్రమానికి పెట్టాడని వివరించారు. అదేవిధంగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన ఆసైన్డ్ మాన్యాల భూములను బలవంతగా తిరిగి గుంజుకొని వాటిల్లో ప్లాటు చేసి అమ్ముతున్నారని మండిపడ్డారు. కేసిఆర్ ఇలాగే వదిలేస్తే భూములు, సింగరేణితో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని కూడా అమ్ముతాడని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల చిత్తశుద్ధి ఉంటే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి భారత రాష్ట్రపతికి సిఫారసు చేసి ఉండువారన్నారు. ప్రజల ఆస్తులను, సంపదను లూటీ చేయడానికి బిజేపి, బిఆర్ఎస్ పాలకులు దొంగ ఆనటకాలు ఆడుతూ ప్రజలను దారి మల్లిస్తున్నారని వివరించారు.

**కేసిఆర్‌కు ఇంత డబ్బు ఎక్కడిది..?**

దేశంలోని అన్ని పార్లమెంటు స్థానాలలో పోటీ చేసే విపక్ష అభ్యర్థుల ఎన్నికలకు అయ్యే ఖర్చు తానే పెడతానని చెప్పిన కేసిఆర్‌కు ఇంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నించారు. తెలంగ్రాణ ఉద్యమ సమయంలో కేవలం తనకు ఇల్లు తప్ప మరే ఆస్తులు లేవని చెప్పిన కేసిఆర్‌కు పార్లమెంటు ఎన్నికలకు ఖర్చు చేసేంత డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని నిలదీశారు. 9సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేసిఆర్ తెలంగాణ వనరులు సంపదను దోపిడి చేసి పోగేసిన డబ్బును ఎన్నికల కోసం ఖర్చు పెట్టడానికి సిద్ధమయ్యాడని అన్నారు. తాను పాదయాత్ర చేసిన ఏ గ్రామంలో కూడా మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని, తెలంగాణలో మిషన్ భగీరథ స్కీం అతిపెద్ద స్కామ్‌గా మారిందని ఆరోపించారు. మిషన్ భగీరథ కోసం వెచ్చించిన 42వేల కోట్లు దోపిడి పాలయ్యాయని అన్నారు. బయ్యారం స్టీల్ ప్లాంటు ఏర్పాటుపై చిత్తశుద్ధి లేని కేసిఆర్ విశాఖ స్టీల్ ప్లాంట్ కొనడానికి అక్కడికి పంపించడం విడ్డూరంగా ఉందాన్నరు.

**ఆదిలాబాద్ అభివృద్ధికి అడుడ్డపడ్డ ద్రోహి కేసిఆర్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా సస్యశ్యామలం కాకుండా పదివేల కోట్లు ఖర్చుతో చేపట్టిన ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టుకు అడ్డుపడ్డ అతిపెద్ద గ్రోహి కేసిఆర్ అని మండిపడ్డారు. ప్రాణహితను చంపేసి రీ డిజైన్ పేరిట కాళేశ్వరం ప్రాజెక్టును కట్టి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాఒ వేల ఎకరాల ముంపుకు సిఎం కేసిఆర్ కారణమయ్యారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కాళేశ్వరం అవినీతిపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్‌తో ముంపున గురవుతున్న ప్రాంతాల్లో రిటైనింట్ వాల్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. 2013 చట్టం ప్రకారం నిర్వాసితులకు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలో ఉన్న సింగరేణి గనులను ప్రైవేట్ పరం చేస్తూ ఉద్యోగావకాశాలు లేకుండా చేస్తున్న కేసిఆర్‌ను ప్రజలు క్షమించరని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగ ఆవకాశాల కోసమని అలాంటిది ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ పరం చేయడం వెనుక దాగున్న మర్మమెంటో చెప్పాలని ఆయన డిమండన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అందరికి రూల్ ఆఫ్ ఆర్డర్ ప్రకారం రిజర్వేషన్స్ ఇస్తామని ప్రకటించారు.

**గాంధీ కుటుంబం కావాల. దోపిడి చేసే పాలకులు కావాలా**

తాతా, నానమ్మ, తండ్రి ప్రధానులైన సొంత ఇల్లు లేనటువంటి నిజాయితీకి నిలువుటద్దం లాంటి రాముల్ గాంధీ కుటుంబం ఆ దేశానికి కావాల. దేశ సంపదను దోపిడిని చేస్తున్న మోడీ, కేసిఆర్ లాంటి వాళ్లు కావాలా. ప్రజలే ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. సొంత ఆస్తులను దేశానికి అంకితం చేసిన గాంధీ కుటుంబమే ఈ దేశానికి మార్గదర్శకమన్నారు. దేశ సంపదను క్రోని క్యాపిటలిస్టులకు దోచిపెడుతున్న ప్రధానిని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ మీద అన్యాయంగా మోడీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలో భాగంగా అనర్హత వేటు వేసిందని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఈ నెల 14న భారత రాజ్యాంగం అందించిన అంబేద్కర్ పుట్టిన రోజున జై భారత్ సత్యాగ్రహ సభ ఏరానపటు చేస్తున్నట్లు ప్రకటించారు. మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు లక్ష మందితో నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా ఏఐసిసి అద్యక్షులు శ్రీ మల్లిఖర్జున ఖర్గే, తెలంగాణ ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే, పాల్గొంటారని వెల్లడించారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పార్లమెంటన సభ్యులు, శాసనసభ్యులు శాసన మండలి సభ్యులు, మాజీపీసీసీ అధ్యక్షులు పిసిసి కార్యవర్గ సభ్యులు ఈ బహిరంగ సభకు హాజరవుతారని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరిగే ఎటువంటి జై భారత్ సత్యాగ్రహ సభకు పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామిక వాదులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో ఆరష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ అజ్మతుల్లా, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధులు జి లోకేష్ యాదవ్, డాక్టర్ విజయ కుమార్, పీసీసీ కార్యదర్శి కేశవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ పరిధిలో 100 శాతం పన్నుల వసూలు లక్ష్యాలను సాధించాలి

ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి** మంగళ వారం జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి మున్సిపల్ కమీషనర్, అధికా రులతో పన్నుల వసూలు, పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పురపాలక సంఘం పరిధిలో నిర్ధేశించిన ఇంటి పన్నుల వసూలు లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని తెలిపారు. పట్టణంలోని పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రతినిత్యం ఇంటింటి నుండి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని నర్సరీ నిర్వహణ సక్రమంగా ఉండాలని, మొక్కల పరిరక్షణపై శ్రద్ధ వహించాలని, వైకుంఠదామాల నిర్మాణ పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేటాయించిన విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అంజయ్య, పట్టణ ప్రణాళిక, పారిశుధ్యం, నర్సరీ అధికారులు సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిబాపూలే సేవలు మరువలేనివి

నిర్మల్ నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

**మొదటిపేజి తరువాయి :** అనంతరం మంత్రి మాట్లాడుతూ అణగారినవర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యకు మార్గదర్శకుడు, వెనుకబడిన వర్గాల జీవితాల్లో సమూల మార్పుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు జ్యోతిబాపూలే అని, పూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. పూలే ఆశయాలకు అనుగుణంగా ఆయన చూపిన బాటలోనే సీఎం కేసీఆర్ సారథ్యంలోని తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందని, రాష్ట్రంలో ఆడబిడ్డల విద్యాభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ వర్గాల్లోని బాలికలను విద్యవైపు మళ్లించేందుకు ప్రత్యేకంగా గురుకుల పాఠశాలలతోపాటు ఇంటర్, డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాలలను నెలకొల్పిందని తెలిపారు. దేశంకోసం, సమాజహితం కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటంచేసిన మహనీయుల విగ్రహాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, నిర్మల్ జిల్లా కేంద్రంలో పూలే విగ్రహాన్ని కూడా ఏర్పాటుచేస్తామని ఈసందర్భంగా మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా పరిషత్ చైర్మెన్ విజయలక్ష్మి రాంకిషన్‌రెడ్డి, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఉప్పుకృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :



**మొదటిపేజి తరువాయి :** నూతన సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి మంగళవారం రోజు పరిశీలించారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు చేతుల మీదుగా నిర్మల్ సమీకృత కలెక్టరేట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. అధునాతన సౌకర్యాలు, సకల హంగులతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవన సముదాయాన్ని ఏప్రిల్ నెలలో ప్రారంభోత్సవం చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీనికి సంబంధించి అన్ని గదులలో ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు తగు సూచనలను, సలహాలను ఇచ్చారు. నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో గార్డెనింగ్, మొక్కలునాటడం, సుందరీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, బార్డర్ ప్లాంటేషన్ చేయాలని, మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలని తెలిపారు. అలాగే వెహికిల్స్ పార్కింగ్, హెలీప్యాడ్, తదితర వాటిని పరిశీలించి కలెక్టరేట్ చుట్టూ మొక్కలు నాటాలని, నాణ్యమైన ప్రమాణాలు పాటించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## జిల్లా సమీకృత కలెక్టరేట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**

మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** మంగళవారం రోడ్లు-భవనాల శాఖ ఈఈ రాముతో కలిసి సమీకృత కలెక్టరేట్ భవనంలో కొనసాగుతున్న కార్యాలయాలు గదులు, కలెక్టర్ ఛాంబర్, వివిధ పనుల నిమిత్తం కార్యాలయాలనికి వచ్చే అర్జీదారులు, సందర్శకులు వేచి ఉండే గది, త్రాగునీరు, విద్యుత్ ఏర్పాటు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిన సమాకృత కలెక్టరేట్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కార్యాలయ ఆవరణలో గడ్డి, మొక్కలను నాటి సంరక్షించి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండెలా చర్యలు తీసుకోవాలని కార్యాలయమునకు వచ్చే అంతర్గత రహదారులు, మురుగు కాలువలు, పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు. పనుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## రియల్ వ్యాపారి దారుణ హత్య భూతగాదాలే కారణం

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త



**మొదటిపేజి తరువాయి :** ఇదే ప్లాటని కూనారపు మల్లేష్ వేరే వ్యక్తులకు అమ్మాడు. ఈ విషయంలో కూనారపు మల్లేష్, మృతునికి గొడవలు జరుగుతున్నాయి. భూవివాదం విషయంలో కూనారపు మల్లేష్, ఇంకా కొంత మంది హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే నడిపెల్లి లక్ష్మీకాంత రావుకి అప్పుడప్పుడు డ్రైవర్‌గా పనిచేసే మామిడి శ్రీనివాస్ ఈ రోజు నడిపెల్లి లక్ష్మీకాంతరావు ఇంటికి వచ్చి, మృతుడు ఎక్కడ ఉన్నాడు అని భార్యను అడగగా, క్యాతనపల్లిలోని ప్లాట్ వద్దకి వెళ్లాడు అని చెప్పింది. ఆ తర్వాతనే



మృతుడిపై దాడి జరిగింది. కావున అతనిపైన కూడా అనుమానం ఉందన్నారు. సంఘటన స్థలాన్ని డీసీపీ, ఏసీపీ, సిఐ పరిశీలించారు. రామకృష్ణాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వాహనాల తనిఖీలో పట్టుబడిన దొంగిలించబడ్డ బండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల ఎక్స్ రోడ్ వద్ద ట్రాఫిక్ ఎస్సై దేవేంధర్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపి 25ఎజె 7278 అనే వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించగా ఎటువంటి పత్రాలు లేకపోవడంతో, ఫైన్ వేసే క్రమంలో వాహనం కామారెడ్డి జిల్లాకు చెందిన నాగిరెడ్డి అనే వ్యక్తి వాహనంగా గుర్తించారు. నాగిరెడ్డి తన బైక్ పోయిందని మెట్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేయడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై దేవేంధర్‌రెడ్డి తెలిపారు. దీంతో అక్కడి పోలీసులను సంప్రదించగా నిర్మల్ ట్రాఫిక్ పిస్ నుంచి వచ్చిందని, గుర్తించి వాహనానికి సంబంధించిన నాగిరెడ్డి అనే వ్యక్తిని నిర్మల్‌కు పిలిపించి నిర్మల్ పట్టణ సీఐ మల్లేష్ ఆదేశాల మేరకు వాహనాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ తనిఖీలో ట్రాఫిక్ ఎస్సై దేవేందర్‌రెడ్డి, సిబ్బంది రాజశేఖర్, మోయిన్, యశ్వంత్, భోజన్న తదితరులు ఉన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేయాలి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో మంగళవారం రోజు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ యువమోర్చా జాతీయ కార్యదర్శి సోలంకి శ్రీనివాస్, బిజెపి జిల్లా అధ్యక్షులు పడకంటి రమాదేవిలు హాజరై మాట్లాడారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లాలో బూత్ స్వశక్తి అభియాన్‌లో భాగంగా జిల్లాలో ప్రతీ బూత్‌లు పటిష్టం చేస్తూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేయాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని, జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అలివేలు మంగ, పార్లమెంట్ సంఘటన మంత్రి రవి, నిర్మల్ అసెంబ్లీ కన్వీనర్ నాయుడి మురళీధర్, ముధోల్ అసెంబ్లీ కన్వీనర్ తాడేవార్ సాయినాథ్, ఖానాపూర్ అసెంబ్లీ కన్వీనర్ పడాల రాజశేఖర్, రవీంధర్‌రెడ్డి, అసెంబ్లీ సంఘటన మంత్రి అఖిలేష్ రెడ్డి, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు ఒడిసెల అర్జున్, దళిత జిల్లా అధ్యక్షులు రాచకొండ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## నేషనల్ హైవే దిశమార్చాలని ఎంపికి బాధితుల వినతి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



మున్సిపాలిటీ నేషనల్ హైవే 63 బాధితులు మంగళవారం ఎంపీ మోర్లకుంట వెంకటేష్ నేతను కలిసి వినతి పత్రం అందజేశారు. కొత్తగా ఏర్పడే నేషనల్ గ్రీన్‌హైవే 63 మున్సిపాలిటీలోని రైతుల పంట పొలాలు నివాస గృహాలు పెద్ద ఎత్తున చాలా ప్రజలు నష్టపోతున్నారని తెలిపారు. కోరుట్ల, మెట్టపల్లి. జగిత్యాల, ధర్మపురి లాగా ప్రతి దగ్గర బైపాస్ తీయడం జరిగింది. వాటిలాగా మున్సిపాలిటీ కూడా బైపాస్ ఏర్పాటే చేయాలని ఎంపీ బోర్లకుంట వెంకటేష్‌నేతను మాకు నష్టం కలగకుండా చేయాలని కోరారు. ఎంపీ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి బాధితులకు నష్టం కలగకుండా చూస్తానని హామీ ఇచ్చారు. వినతి పత్రం అందజేసి వారిలో హైవేలో భూమి కోల్పోయే బాధితులు రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలు

లోకేశ్వరం, ప్రభాతవార్త :



లోకేశ్వరం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బహుజనుల హక్కుల సాధన కోసం సమ సమాజ స్థాపన కోసం పాటుపడిన మహోన్నతవ్యక్తి మహాత్మాజ్యోతిబాపూలే అని అన్నారు. ఆయన ఆశయ సాధనకోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. యువత కలిసికట్టుగా పనిచేసి అగ్రవర్ణాల ఆధిపత్యం నుంచి బహుజన రాజ్యాధికారం వైపు ప్రజల ఆలోచన విధానాన్ని మార్చి రాబోయే కాలంలో బీసీలే రాజ్యాధికారం సాధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లలిత భోజన్న, పిఎసిఎస్ ఛైర్మెన్ రత్నాకర్‌రావు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మోడం శంకర్, జిల్లా కార్యదర్శి దండె రమేష్, టెక్నికల్ అసిస్టెంట్ రవీంధర్, శారద, మండల సిబ్బంది పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే

**-దుంపల రంజిత్ కుమార్, సీఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**-ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 196వ జయంతి**

నస్పూర్, ప్రభాతవార్త




ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జోనయతిరావు పూలే 196వ జయంతిని శ్రీరాంపూర్ ఓసిపి, నర్సరీ, నస్పూర్ గాంధీ నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ 1827వ సంవత్సరంలో మహారాష్ట్రలో జన్మించిన జ్యతిరావు పూలే విద్య ద్వారానే సమాజాన్ని మార్చాలనే ఆశయంతో అణగారిన వర్గాల జీవితాల్లో అక్షర జ్యోతులు వెలిగించిన మహానీయుడు, మనువాదాన్ని మట్టుచేసి, మనవాదానికి బాటలు వేసిన తాత్వికుడు, సనాతన, ఛాందస, మత, సాంఘిక మూఢ దురాచారాల నిర్మేలనుకు ఉద్యమిస్తూ సమానత్వానికి బాటలు వేసిన సామాజిక వైతాళికుడని అన్నారు. సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పరిచి సమాజహితం కోసం సర్వస్వం ధారపోసిన శ్రామికుడు, అఖండ అక్షర జ్యోతి, ఆది గురువు మహాత్మ జ్యోతిరావుపూలే అని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన పడ్డ శ్రమ, తపన తన జీవిత భాగస్వామి అయిన సావిత్రిబాయి పూలేను చదువుల తల్లిగా మార్చి తన ఉద్యమాల్లో బాగం చేసి అట్టడుగు, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడ్డ ఆ మహానీయుడి కృషి చారిత్రాత్మకమైనదని అన్నారు. అసమానతలు, అంటరానితనం, వివక్ష, దోపిడిలు లేని నూతన సమసమాజ నిర్మాణాకి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దుర్కే మోహన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మిపెల్లి రాజు, ఎస్‌సికెఎస్ శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు కుమారి, గట్టు మహేందర్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అభినవ్, మండల నాయకులు గోపి, రాములు, చింతల రాజాం, జగటి చందు తదితరులు పాల్గొన్నారు.

# కొమురం భీమ్ సేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త



కొమురం భీమ్ సేవా సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందని గౌరవాధ్యక్షులు కారుకూరి చంద్రమౌళి, డైరెక్టర్ చిలువెరు పున్నం పాల్గొన్నారు. ముందుగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ పాల్గొని మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటాలని పూలమాలతో ఘన నివాళులర్పించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాలు అణిచివేతకు వ్యతిరేకంగా నిరంతరం పోరాడిన యోధుడు మహాతమ జ్యోతిరావు పూలే అని అన్నారు. క్లబ్ అధ్యక్షుడు సందెల వెంకటేష్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని సతారా వెనుక బడుగు వర్గాల చెందిన మాలి కులంలో 1827 ఏప్రిల్ 11న జన్మించిన బుద్ధుడి బోధనలు కబీర్ రచనలు పూలేని ప్రభావితం చేశాయని అన్నాడు. అనంతరం పిల్లలకు పండ్లు మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, మహేష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు సుధీర్, సురేందర్, గట్టయ్య, విగ్నేష్, ప్రదీప్, రాజేష్ గౌరవ సభ్యులు పాల్గొన్నారు.

# ముధోల్ సీఐ, ఎస్సైలకు సన్మానం





ముధోల్, ప్రభాతవార్త :

ముధోల్ సీఐ వినోద్‌రెడ్డి, నూతన ఎస్సై సాయికిరణ్‌లకు గ్రామ అభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సన్మానించారు. మంగళవారం విడిసి ఆధ్వర్యంలో ముధోల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ, ఎస్సైలను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామంలో పండుగల సమయంలో అవాంఛనీయ సంఘటనలను జరుగకుండా మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విడిసి అధ్యక్షులు గుంజలోల్ల నారాయణ, ఉపాధ్యక్షుడు ఆనందరావు పటేల్, కార్యదర్శి కెదారి నారాయణ, కోశాధికారి మైత్రి సాయినాథ్, సహాయ కార్యదర్శి పెద్ద కర్రోల మోహన్, సభ్యులు, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి పోతన్న యాదవ్, మాజీ ఉప సర్పంచ్ దశరథ్, బీజేపీ నాయకులు తాటివార్ రమేష్, సంగోళ్ల పోతన్న, వార్డు సభ్యులు బాబు, పోశెట్టి, కపాటే పోతాజీ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిసి జాగృతి ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

మంచిర్యాల, ప్రభాతవార్త



తెలంగాన బిసి జాగృతి ఆధ్వర్యంలో మంచిర్యాల పట్టణంలోని పూలే చౌరస్తా(బెల్లంపల్లి చౌరస్తా) నందు మహాత్మ జ్యోతిబాపూలే 196వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జెడ్పి వైస్ చైర్మన్ తొంగల సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ముఖేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె భూమేష్, మహిళా నాయకురాలు అత్తి సరోజ పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే జయంతి సందర్భంగా అధికారికంగా జరిగిన కార్యక్రమంలో పూలే విగ్రహ స్థాపన కోసం స్థలం కేటాయించాలని గౌరవ జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. పూలే జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వమించిన సందర్భంలో జిల్లా కలెక్టర్ పూలే విగ్రహాన్ని బెల్లంపల్లి చౌరస్తాలో స్థాపించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటానని తెలియజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ బిసి జాగృతి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే సేవలను కొనియాడుతూ బెల్లంపల్లి చౌరస్తా నందు పూలే విగ్రహాన్ని స్థాపించాడానికి అన్ని రాజకీయ పార్టీలు కుల సంఘాల వృత్తి సంఘాలు తమ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ బిసి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మూగల మహేష్, తెలంగాణ బిసి జాగృతి పట్టణ అధ్యక్షులు వైద్య భాస్కర్, ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మెంత్యాల సంతోష్, జక్కం రవీందర్, కార్యదర్శులు వెన్నంపల్లి రవీందర్, బద్ది శ్రీనివాస్, గుమ్ముల శ్రీనివాస్, జక్కుల రాజు, గందె శ్రీ తిరుపతి, దూలం రాజేందర్ గౌడ్, నులిగొండ శ్రీనివాస్, సీనియర్ నాయకులు కర్రె లచ్చన్న, రంగు రాజేశం, నులిగొండ ప్రకాష్, పడాల రామన్న, నైనాల వెంకటేశ్వర్లు, పెద్దపల్లి సూరయ్య, కోటయ్య, పొట్టాల మల్లేష్, ఠాగూర్ సింగ్, తెలంగాణ బిసి జాగృతి యువజన అధ్యక్షులు మంచెర్ల సదానందం పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి విద్యా ప్రధాత మహాత్మ జ్యోతిబాపూలే 196 జయంతి వేడుకలను ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలతో పాటు పలు స్వచ్ఛంద సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలకు నూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌతమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పూలే ప్రతి ఒక్కరికి చదువు రావాలని దృఢ సంకల్పంతో ఆనాటి సమాజంలో అనగారిన కులాలను దగ్గర రానివ్వని రోజుల్లో నడుంబిగించి ప్రతి ఒక్కరికి విద్య అందించాలని ఉదేద్దశంతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను దరికి తీర్చి వారికి విద్యను అందించిన గొప్ప మహానీయుడు అన్నారు. అంతేకాకుండా అతనికి తోడుగా అతని భార్య సావిత్రిబాయి పూలే కూడా మహిళలందరికి చదువు రావాలని ఉద్దేశంతో వారికి కూడా చదువు చెప్పిన గొప్ప విద్యావంతురాలు అన్నారు. అంతేకాకుండా మంచి సామాజిక ఉద్యమకారుడు, సంఘసంస్కర్త సత్యశోధక సంస్థను స్థాపించి దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిన గొప్ప మహానీయుడు అన్నారు. అలాగే అంటారానితనానికి వ్యతిరేకంగా విద్య వ్యాప్తికి విశేష కృసి చేసిన ఆశయాలు ఎన్నటికి మరువలేమన్నారు. ప్రభుత్వం సైతం అతడిని మహాత్ముడుగా గుర్తించి ఆయన పేరిట పాఠశాలలు ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ స్వప్న కుమారి, పలు సంఘాల నాయకులు పాదం శ్రీనివాస్, పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఆవునూరి లచ్చన్న, చిప్పకుర్తి నారాయణ, లింగంపల్లి వెంకటేష్, దొంత నర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని అంబేద్కర్ భవనం నందు అంబేద్కర్ సంఘ మండలాధ్యక్షుడు దొంత నర్సయ్య ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పలువురు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ పూలే సామాజిక ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, బలహీన బడుగు వర్గాల ఆశాజ్యోతి అని కొనియాఆరు. సమాజంలో అనిచివేతకు, ఆరాచకాలకు వ్యతిరేకంగా"సత్యశోధక సంస్థను " స్థాపించి దేశవ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప శక్తి అని అన్నారు. అంటరానితనానికి, వ్యతిరేకంగా విద్యావ్యాప్తికి, విశేష కృషి చేసిన వ్యక్తి పూలే అని కొనియాడారు. పూలే ఆశయాల సాధన కోసం అందరం సమిష్టిగా కృషి చేయాలన్నారు. జ్యోతిరావు పైలేకు కేంద్రప్రభుత్వం భారతరత్న అవార్డుతో సమచిత గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణాధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, ఆవునూరి లచ్చన్న, చిప్పకుర్తి నారాయణ, లింగంపల్లి వెంకటేష్, లింగన్న, కిషన్, రాందాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14 జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలి

**-ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి**

**-మంచిర్యాలలో సభాప్రాంగణం ఏర్పాట్లను పరిశీలించిన నాయకులు**

నస్పూర్, ప్రభాతవార్త

దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిరంతరం పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి మద్దతుగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర మంచిర్యాల చేరుకున్న సందర్భంగా ఈ నెల 14న అంబేద్కర్ జయంతి రోజున మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని నిర్వహించే భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాస్వామ్యవాదులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం సభా ప్రాంగణం ఏర్పాట్లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. దేశ సంపదను కార్పొరేట్‌వ్యక్తులకు దోచిపుడుతున్న ప్రధాని మోడిని ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ పట్ల బిజేపి కక్షపూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. అదానీ ఆస్తులపై జేపీసీ వేయాలని కోరిన రాహుల్ గాంధీని సభలో లేకుండా చేసే కుట్రలో భాగమే ఈ అనర్హతవేటు అని పేర్కొన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం సాగిస్తున్న కుట్రలను వ్యతిరేకిస్తూ రాహుల్ గాంధీకి మద్దతుగా నిర్వహించే ఈ భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే హాజరవుతున్నట్లు వెల్లడించారు. భట్టి పాదయాత్ర చేసిన గ్రామాలను పరిశీలిస్తే ఈ జిల్లా అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వం ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లుగా కనిపించిందన్నారు. పోడు భూముల సమస్య, సింగరేణి ప్రవేటీకరణ, ప్రాణహిత ప్రాజెక్టును చంపేయడంతో బీడు భూములుగా మారిన పంటపొలాలు, కాళేశ్వరం ప్రాజెక్టుతో నీట మునుగుతున్న పంట పొలాల



సమస్యలు అనేకం వెలుగు చూశయాన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి అనిల్ కుమార్, పీసీసీ జనరల్ సెక్రటరీ నెమిండ్ల శ్రీనివాస్, భూపాలపల్లి డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, జగిత్యాల డిసిసి అధ్యక్షుడు లక్ష్మణ్ కుమార్, హనుమకొండ డిసిసి అధ్యక్షులు నాయిని రాజేందరన రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి జి లోకేష్ యాదవ్, టీపీసీసీ సెక్రటరీ కొత్త కురువ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

# వాకర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి

మంచిర్యాల, ప్రభాతవార్త



మంచిర్యాల జిల్లా కేంద్రంలోని రాముని చెరువు కట్ట వాకర్స్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పలువురు వాకర్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. పూలే ఆశయాలను కొనసాగించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూలే సామాజిక ఉద్యమకారుడు, సంఘసంస్కర్త, బలహీన బడుగు వర్గాల అణగారిన కులాల ఆశాజ్యోతి అని కొనియాడారు. సమాజంలో అణిచివేతకు, ఆరాచకాల వ్యతిరేకంగా "సత్యశోధక సంస్థను" స్థాపించి దేశ వ్యాప్తంగా ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చిన గొప్ప శక్తి అని అన్నారు. అంటరానితనానికి, వ్యతిరేకంగా విద్యావ్యాప్తికి, విశేష కృషి చేఇసన వ్యక్తి పూలే అని కొనియాడారు. పూలే ఆశయాల సాధన కోసం సమిష్టిగా కృషిచేయాలని అన్నారు. మహాత్ముడిగా పేరుగావించిన పూలే జీవిత చరిత్రను దేశవ్యాప్తంగా అన్ని భాషల్లో పాఠ్య పుస్తకాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ పైన జ్యోతిబా పూలే, సావిత్రిబా పూలే కాంస్య విగ్రహాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జ్యోతి రావు పూలేకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డుతో సమచిత గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రంలో సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం అధ్యక్షుడు, వాకర్ సభ్యుడు గజెల్లి వెంకటయ్య, సామిజిక ఉద్యమకారుడు రంగు రాజేశం, రాష్ట్రపతి అవార్డు గ్రహీత గుండేటి యోగేశ్వర్, వాకర్ సభ్యులు కర్రే లచ్చన్న, రాదేశ్యామ్, బూర్ల జ్ఞాని, తిరుపతి, అంజన్ రావు, సుధీర్, రాజేశం గౌడ్, రాజమల్లు, మహేందర్ రావు, రాంరెడ్డి, నటేశ్వర్, మోహన్, కమాలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# 19వ వార్డులో కంటి వెలుగు

రామకృష్ణాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడుత కంటి వెలుగు కార్యక్రమం మంగళవారం రోజు పుర పరిదిలో 19వ వార్డులో పురపాలక సంఘం చైర్‌పర్సన్ జంగం కళ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ఇంచార్జ్ గాండ్ల సమ్మయ్య, కమిషనర్ వెంకట్ నారాయణ, మేనేజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

లక్షెట్టిపేట రూరల్, ప్రభాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మంగళవారం మండలలోని పాత కొమ్ముగుడెం గ్రామంలో మహాత్మా జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాగుల రాజేశం మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావుపూలే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబెద్కర్ గ్రామ కమిటీ అధ్యక్షులు బైరం రవి, ప్రధాన కార్యదర్శి మేకల దీలిప్, గౌరవ అధ్యక్షులు బెక్కం వెంకటేష్, జెంగిలి శ్రీనివాస్, వార్డు మెంబర్ చంద్రయ్య, మమిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కుమురంభీం ఆసిఫాబాద్ వార్త

# మైనార్టీ గురుకులంలో ఇఫ్తార్ విందు

**-పాల్గొన్న ఆర్ఎల్సీ గుల్బం శ్రీధర్**

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*





రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాసాల సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలో బలగాల శివారులో బాలుర-2 మైనార్జీ గురుకుల ప్రిన్సిపల్ జబ్బార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. మహ్మద్ ప్రవక్త ప్రవచనాలకు అనుగుణంగా రంజాన్ మాసంలో అధ్యాత్మీక, సేవాగుణాలు అలవర్చుకోవడం, హృదయాల్లో దయాగుణం వెల్లి విరవడం అభినందనీయమని టెమ్రిస్ ఆర్ఎల్సీ గుల్బం శ్రీధర్ అన్నారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలురు-2 మైనార్టీ గురుకులంలో విద్యార్థులు రంజాన్ నెల ప్రారంభం అయినప్పటి నుండి విద్యార్థులకు ఉపవాసాలు, ఐదు పూటల నమాజ్, సాహెర్, ఇఫ్తార్, తరాబి ప్రార్థనలు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని అన్నారు. అదే విధంగా ప్రిన్సిపల్ అధ్యాకుల ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేసే సిబ్బందికి పండగ వేళ రంజాన్ మాసం పురస్కరించుకొని బట్టల పంపిణి చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలురు -1 మైనార్టీ గురుకులం ప్రిన్సిపల్ షుజాద్ అలీ హాష్మీ, బాలురు-2 వార్డెన్ ఇక్బాల్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి

**-జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి**
**- రాస్పల్లి గ్రామంలో మహత్మా జ్యోతిరావుపూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ**

*కాగజ్‌నగర్ రూరల్,ప్రభాతవార్త :*

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతీ ఒక్కకు కృషిచేయాలని కుమ్రం భీం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. మంగళవారం మహత్మా జ్యోతిరావుపూలే 197వ జయంతి సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని రాస్పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహత్మాజ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావుతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం జిల్లా జడ్పీ చైర్‌పర్సన్, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్‌లు పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాలులర్పించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ భారత మాత ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరాని తనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంఘ సంస్కర్త



జ్యోతిరావు పూలే, మహిళ అభివృద్ధికి మార్గదర్శి ,నిత్య స్పూర్తిప్రదాత, అన్యాయాలను రూపుమావడానికి తన జీవితాన్ని ధారపోసిన మహాత్ముడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు. మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు మాట్లాడుతూ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడైన జ్యోతిరావు పూలే తన భార్య సావిత్రిబాయి పూలేతో విద్యను అందించేందుకు పాఠశాలలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషిచేశారని, స్త్రీలకు ఆత్మస్థైర్యాన్ని కల్పించి వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు



కృషిచేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని కొనియడారు. అంతకు ముందు రాస్పల్లి గ్రామానికి వచ్చి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి, జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావులను ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల ఎంపీపీ చీపిరిశెట్టి శంకర్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సిద్ధిక్, గ్రామ సర్పంచ్ బొమ్మెనల పద్మ కిషన్, మాలీ సంక్షేమ సంఘం గ్రామ అధ్యక్షుడు గుర్లె ఆంజనేయులు, కమిటి సభ్యులు గుర్లె పెంటు, మోర్లె పెంటు, మొర్ల మల్లేష్, మాలీ సంఘం నాయకులు,మాలీ కులస్థులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పూలే స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

*కాగజ్‌నగర్ టౌన్,ప్రభాతవార్త :*



మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా పట్టణంలో నిర్వహించిన పూలే జయంతి కార్యక్రమంలో పాల్గొన్న మహాత్మా జ్యోతిబాపూలే చిత్రపటానికి భాజపా నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గ భాజపా నాయకుడు డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని, సామాజిక సమన్యాయం కోసం పాటుపడిన దీశాలి అని, మహిళల విద్యాభివృద్ధి కోసం పూలే దంపతులు చేసిన అమోఘమని కొనియాడారు. మహాత్మా జ్యోతిబాపూలే స్పూర్తితో కేసిఆర్ ప్రభుత్వం దురాగతాలను మరియు అణచివేత దోరణలకు వ్యతిరేకంగా యువత పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నాయకులు కొంగ సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యాక్షులు ముత్తు అశోక్, జిల్లా నాయకులు పిర్సింగుల తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు జాడి దీపక్, డోంగ్రి కార్తిక్, సంతోష్ ఠాకూర్, రమేష్, చిప్పకుర్తి శ్రీనివాస్, కుమార్‌గౌడ్, నికోడె అర్జున్, రాజేందర్, జాంజోడ్, అనిల్‌కుమార్, అర్గకొండ ప్రశాంత్, బాబురావు, కొండ తిరుపతి, రావుల నగేష్, బొమ్మెన శ్రీనివాస్, సదాశివ్, తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నిర్మూలనకై కంటి వెలుగు ఎంతో ఉపయోగం

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*

సిర్పూర్ (టి) మండలంలోని పారిగాం గ్రామ పంచాయతీలో కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం రోజున సర్పంచ్ దుర్కె లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ అంధత్వ కంటి సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. గ్రామ పంచాయతీలోని ప్రజలకు ఏ కంటి సమస్య ఉన్న వారైనా నివారణ మార్గాలను నాణ్యత కలిగిన వైద్యం ఖర్చు లేకుండా అందుబాటులోకి తేవడం ప్రభుత్వ లక్ష్యమని, 18 సంవత్సరాలు పైబడిన వారు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చనకాపూర్ లావణ్య, ఎంపిటిసి కర్మన్‌కార్ తుకారాం, పంచాయతీ కార్యదర్శి సుజాత, డాక్టర్ సంధ్యారాణి, సూపర్‌వైజర్లు ఉషారాణి,, ఏఎన్ఎం భూదేవి, జాదవ్ బావూజి, చన్కపురి రాజేంద్ర ప్రసాద్, ఆశా వర్కర్లు, పద్మ, విశాఖ మౌనిక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

*సిర్పూర్ (టి),ప్రభాతవార్త :*



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం రోజున మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా ఎంపీపీ చునార్‌కర్ సువర్ణ ఉమాజి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘసంస్కర్త అని సామాజిక సమన్యాయం కోసం పాటుపడిన మహనీయుడని అన్నారు, కుల లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాల వారికి విద్య అందించాలని విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సదాశివ్, రాజ్‌కుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు అఖిల్, ఇఫాత్ హుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చింతగూడలో ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో మంగళవారం మహాత్మాజ్యోతిరావు పూలే 197వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహత్యా జ్యోతిబాపూలే చిత్రపటానికి పలువురు పూలమాల వేసి ఘన నివాళలర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, అంటరాని తనాన్ని రూపుమాపడానికి కృషిచేసిన సామాజిక సంస్కర్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్య స్పూర్తిప్రదాన మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చింతగూడ గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఖాన్, మాజీ ఎంపీటిసి నికూరె నాగేందర్, గ్రామ పటేల్ నాందేవ్, షెండె చంద్రయ్య, పోచయ్య, బాబురావు, యువకులు ఆదే తిరుపతి, అరుణ్, ఆనంద్, కారోబార్ మహేష్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సమతా సొసైటి ఆధ్వర్యంలో మహత్మా జ్యోతిబాపూలే జయంతి

*కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :*



కాగజ్‌నగర్ మండలంలోని దీక్షభూమిలో మంగళవారం సమతా సొసైటి కాగజ్‌నగర్ ఆధ్వర్యంలో మహత్మా జ్యోతి బాపూలే జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గం జనార్ధన్, డాక్టర్ తేమాజి, దుర్గం విస్తారు, దుర్గం రాంచందర్, మిడిమడుగుల తిరుపతి,జాడె శ్రీనివాస్, డోంగ్రె గజానంద్, సాయి ప్రసాద్, మోహన్ దుర్గం, విలాస్ దుర్గం, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి బాపూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

**-మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే**

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



జ్యోతి బాపూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే అన్నారు. బహుజన నాయకులు గొప్ప సంఘసంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే 196వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం తలమడుగు మండలంలోని సాయిలింగి గ్రామంలో ఉన్న సాయి వృద్ధాశ్రమానికి రూ.35వేలతో విలువైన వంట పాత్రలు, ఒక ఎల్ఈడీ టీవీ, రెండు కర్చెటన్లను మిగితా సామాన్లను అందజేశారు. ఈసందర్భంగా అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే మాట్లాడుతూ జ్యోతిరావు పూలే దంపుతుల స్పూర్తితో మాలీ మహా సంఘం అనేక సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ తమ సామాజిక బాధ్యతను నెరవేరుస్తూ, సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాల చేస్తుందని, ఇదే స్పూర్తిని మాలీయువత, మాలీ సంఘం పెద్దలు, మాలీకులస్తులు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో మాలీ మహా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాంబన్న షిండే, జిల్లా పటేళ్ల సంఘం అధ్యక్షులు గంగారాం శేండే, కార్యవర్గ సభ్యులు రామ్ కిషన్ షిండే, గజానన్ టాకిరే, నందు లేనగురే, మహిళా సంఘం సభ్యులు కల్పన పెట్టుకులే, మనీషా గురునులే పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబా పూలే జయంతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా మంగళవారం జిల్లా క్యాంపు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, పలువురు ముఖ్య అతిథులు హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనుల కోసం ఎంతో పోరాడి ప్రతి వ్యక్తి విద్యలో రాణించాలని, మహిళలకు కూడా విద్య కల్పించాలని అహర్నిశలు కష్టపడి, ప్రతి రోజు బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసే మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఇలా అందరి మధ్యలో జరుపుకోవడం ఎంతగానో ఆనందంగా ఉందన్నారు. జ్యోతి బాపూలే అందరివాడని అందరి కోసం పోరాడి అమరుడైన మహనీయుడైన ప్రతి ఒక్కరూ ఆయన మార్గంలో నడవాలని ఎమ్మెల్యే జోగురామన్న కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రిజ్వాన్ భాషా, జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్ధన్, ఎమ్మెల్యే జోగురామన్న, ఆర్‌డీఓ రమేశ్, రాథోడ్, నాయకులు దత్తు, శ్రీనివాస్, రాజన్న, మాలీ రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్టుకులే తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను కలిసిన నల్ల రత్నాకర్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



హైదరాబాద్‌లో మంగళవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్‌ను నల్ల రత్నాకర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవంలో పాల్గొని వారికి ఘనంగా నివాళుల ర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లా డుతూ గ్రామాల్లో బూత్ స్థాయిలో బీజేపీ పథకాలను ప్రజలకు చెప్పాలని, పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాలని రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ సూచించారని రత్నాకర్‌రెడ్డి తెలిపారు.

## ఘనంగా జ్యోతి బాపూలే జయంతి

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలంలోని గుత్పాల గ్రామంలో జ్యోతి బాపూలే జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథులుగా అనిల్ జాదవ్ హాజరై జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసంధ్భంగా ఆయన మాట్లా డారు. ప్రతి పౌరుడు జ్యోతి బాపూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవి, ఉప సర్పంచ్,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సోనాలలో ఘనంగా జ్యోతిబాపూలే 197 జయంతి వేడుకలు

బోథ్, ప్రభాతవార్త:



సంఘ సంస్కర్త ప్రజా సేవకుడు ఉద్యమకారుడు సత్యశోధక్ సృష్టికర్త మహాత్మా జ్యోతి బాపూలే 197వ జయంతి పురస్కరించుకొని మంగళవారం మండలంలోని సొనాల గ్రామంలోని ఉషోదయ పబ్లిక్ స్కూల్ పాఠశాలలో జ్యోతిబాపూలే అభిమాన సంఘం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి నిర్వహించారు. ఈకార్యక్రమానికి టీఎన్‌జీఓస్ ఇచ్చోడ అధ్యక్షులు గాజుల పోతన్న హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. జ్యోతి బాపూలే గొప్ప సంఘ సంస్కర్త అని, ఈ దేశంలో అందరూ సమానమే అని కులరక్కసిని తరిమికొట్టాలని, మహిళలకు చదువు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టరట్ అమృత్ రావు, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మోదుగు రాజు, అంబేద్కర్ సంఘం మండల ప్రధాన కార్యదర్శి రమేశ్ బత్తుల, ఉషోదయ పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు గంగాధర్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు దినేష్ పాల్గొన్నారు.

## బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతి బాపూలే

ఉట్నూర్, ప్రభాతవార్త:



ఈ దేశంలో మనుషులంతా అన్ని రంగాల్లో సమానత్వంతో జీవించాలని, ఆధిపత్య విలువలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ తన జీవితాన్ని ధారపోసిన భారతీయ సామాజిక తత్వవేత్త,మహాత్మా జ్యోతిరావు గోవిందరావు పూలే ఆశయాలు, కార్యాచరణ నేటికీ స్పూర్తిదాయకమేనని బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షులు ధరణి రాజేశ్ అన్నారు.మహాత్మా జ్యోతిబా పూలే 197వ జయంతి సందర్భంగా బీఆర్ఎస్‌వీ ఆధ్వర్యంలో ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహాత్మా జ్యోతి బాపూలే జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ దేశానికి పూలే చేసిన సేవలు, త్యాగాలను స్మరించుకుద్దామన్నారు.మహాత్మా పూలేను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్వయంగా తన గురువుగా ప్రకటించుకున్నారని గుర్తు చేసుకున్నారన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ మండల అధ్యక్షులు తన్నీరు సతీష్ బాబా శ్యామ్ టైగర్, హరిక్రాంతి, నవీన్, కిరణ్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్ వార్త
మంచిర్యాల, కుమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలోని ఘన్పూర్ గ్రామ పంచాయతీలోని గ్రామం శంబుగూడ గ్రామానికి చెందిన పెందూర్ ఇస్రు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.18000 చెక్కును మంగళవారం బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ ఆదేశాల మేరకు ఈ చెక్కును అందజేసినట్లు ఉట్నూర్ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, ఘన్పూర్ సర్పంచ్ పంద్ర లత తెలిపారు. ఈకార్యక్రమంలో ఆత్రం మాణిక్ షా, ఆత్రం దేవు, కనక శ్యామ్‌రావు, ఆత్రం దేవ్‌రావు, కనక లచ్చు ఆత్రం వినోద్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే రేఖానాయక్

ఉట్నూర్, ప్రభాతవార్త:



మండలంలో హీరాపూర్ గ్రామంలో ఖానాపూర్ నియోజక వర్గం ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యామ్‌నాయక్ మంగళవారం పర్యటించారు. ఈసందర్భంగా ఓ వివాహ వేడుకకు ఎమ్మెల్యే హాజరై వధూవరులకు ఆశీర్వదించి పెండ్లి కనుక అందజేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు దాసండ్ల ప్రభాకర్, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ఉప అధ్యక్షులు డాల్కల యేసు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సులేమాన్ యాపై, ఎంపీటీసీ లచ్చు పటేల్, మహేరాజ్‌ఖాన్, కరీంఖాన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులకు ఇదే చివరి అవకాశం

బేల, ప్రభాతవార్త:

కాకతీయ విశ్వ విద్యాలయ పరిధిలోని అప్పటి ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్‌లో డిగ్రీ వార్షిక విధానంలో చదివి (నాన్ సెమిస్టర్) వివిధ కారణాలతో కొన్ని సబ్జెక్టులు మిగిలి పోయిన విద్యార్థులుకి తిరిగి పరీక్ష ఫీ చెల్లించి పరీక్ష రాసే అవకాశం యూనివర్సిటీ అధికారులు ఇచ్చారు. ఇది చివరి అవకాశం అయితే పరీక్ష ఫీజు చెల్లింపు కోసం యూవర్సిటీకి వెళ్లాల్సిన అవసరం లేకుండా గతంలో చదివిని కాలేజీలోనే ఫీజు చెల్లింపు చేయవచ్చు. దీనికి గాను ఒక్కో సబ్జెక్టుకి 4000, 3000 ప్రోసెస్ ఫీజు ఉంటుంది. ఇదే సమయంలో 2,4,6 సెమిస్టర్ వారికి కూడా ఫీ ఛాన్స్ ఇవ్వడం జరిగింది. విద్యార్థులు అయోమయం గురి కావాల్సిన అవసరము లేదని, ఎలాంటి సందేహాలు ఉన్న వారి వారి కళాశాల ప్రిన్సిపాల్‌లను కలవాలని బేల కీర్తన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ వరప్రసాద్‌రావు, పరీక్ష విభాగ ఇన్‌చార్జి గజానన్ అంకత్వర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో కస్తూరిభా స్కూల్‌కి రోడ్డు పక్కన ఉన్న జ్యోతిరావు పూలే జయంతిని మంగళవారం యువజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పూలే దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడు పిడుగు స్వామి యాదవ్, చిన్నచ ఉల్లాస్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

# -జి.ఓ నం.58,59 దరఖాస్తు గడువు పొడిగిస్తూ క్రమబద్ధీకరణకు మరొక అవకాశం

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త**



జి.ఓ.నం.58,59 ప్రకారం ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు అర్హత గల లబ్ధిదారుల కొరకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. జి.ఓ.నం.58,59 క్రింద అభ్యంతరం లేని ఆక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు గడువును ఈ నెల 30వ తేదీ వరకు పొడగిస్తు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడంతో పాటు క్రమబద్ధీకరణ వర్తించే కటాఫ్ తేదిని 2014 జూన్ 2వ తేదీ నుండి 2020 జూన్ 2వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, ఈ ప్రకారం అర్హత గల వారు మీ-సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆక్రమిత అసైన్డ్ అభ్యంతరం లేని ఇతర ప్రభుత్వ స్థలాలు, అర్బన్ సీలింగ్ భూములను నిబంధనల మేరకు హక్కులు బదలాయింపు కొరకు దరఖాస్తు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జి.ఓ.నం.58 ప్రకారం 125 చదరపు గజాలలోపు స్థలాలు ఉన్న పేదలకు ఉచితంగా, అంతకన్నా ఎక్కువ విస్తీర్ణమైతే మార్కెట్ ధరకు క్రమబద్ధీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆక్రమణదారులు 2014 జూన్ 2వ తేదీలోపు సంబంధిత స్థలంలో నివాసం ఏర్పాటు చేసుకున ఉండాలన్న నిబంధనను సవరిస్తూ 2020 జూన్ 2వ తేదీలోపు వారికి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. మార్చి 17వ తేదీన విడుదల చేసిన నూతన జి.ఓ.నం.29 ప్రకారం దరఖాస్తులు చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం మీ-సేవ కేంద్రాలలో జి.ఓ.నం 58,59 పోర్టల్ను తిరిగి తెరిచిందని 58,59 ఉత్తర్వుల క్రింద గతంలో తిరస్కరణకు గురైన దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో జి.ఓ.నం 76 క్రింద ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ కొరకు తాజాగా దరఖాస్తులు జరుగుతుందని, గతంలో సరైన ఆధారాలు లేక దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు, దరఖాస్తు తిరస్కరణకు గురైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఇంటి పన్ను, ఇంటి నంబర్ రశీదులు, నల్లా పన్ను, విద్యుత్ బిల్లు లాంటివి ఆధారాల క్రింద దాఖలు చేయాలని, రేషన్ కార్డు, లాంటివి దరఖాస్తుతో పాటు జత చేయాలని తెలిపారు. 125 గజాల కంటే ఎక్కువ స్థలం ఆక్రమించుకున్న వారికి జి.ఓ నం.59 ప్రకారం మార్కెట్ ధర లెక్కించడం జరుగుతుందని 126 నుంచి 250 గజాల వరకు రిజిస్ట్రేషన్ ధరలో 50శాతం చెల్లించవలసి ఉంటుందని, 251 నుంచి 500గజాలలో లోపు 75 శాతం చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. వాణిజ్య అవసరాల కోసం వినియోగించే స్థలం అయితే పరిమాణంతో నిమిత్తం లేకుండా రిజిస్ట్రేషన్ ధర చెల్లించి క్రమబద్ధికరించుకోవాలసి ఉంటుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# మండలంలోని ఘనంగా జ్యోతి రావు
# పూలే జయంతి వేడుకలు

**జన్నారం, ప్రభాతవార్త**



మండలంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జన్నారం మండలం కేంద్రంలోని పోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు సిటిమల భరత్ కుమార్ ఆధ్వర్యంలో అదేవిధంగా మండలంలోని తిమ్మాపూర్ గ్రామ పంచాయతీలో సర్పంచ్ జాడి గంగాధర్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధిపత్య ధోరణులకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక తత్వవేత్త అని వర్ణ, లింగ వివక్షతకు వ్యతిరేకంగా దళిత గిరిజన బహుజన వర్గాల అభివృద్ధికై 200 ఏండ్ల క్రితమే కార్యాచరణ చేపట్టిన ఘనుడని కొనియాడారు. మహిళలకు విద్య హక్కు కల్పించాలన్న ఉద్దేశయంతో మహిళలకు పాఠశాలను ఏర్పాటు చేసిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, పలువురు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల విద్య అవసరం అని చాటిన మహనీయుడు మహాత్మా జ్యోతిబాపూలే

## ... జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త :**



మహిళలకు విద్య అవసరం అని చాటిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయాలను సాధించే దిశగా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలను జిల్లా అదనపు కలెక్టర్లు రాజేశం, చాహత్ బాజ్‌పాయి, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు ఆత్రం సక్కుతో కలిసి హాజరు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు విద్యను అందించేందుకు అహర్నిశలు శ్రమించిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. మహాత్మ జ్యోతిబాపూలే సామాజిక కార్యకర్త, మేధావి, కులాలకు అతీతంగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం, వారిలో ఆత్మస్థైర్యం కల్పించి హక్కుల కోసం పోరాడి సాధికారిత కల్పనకు కృషిచేశారని అన్నారు. మహాత్మ జ్యోతిబాపూలే తన భార్య సావిత్రి బాయి పూలేతో కలిసి భారతదేశంలో మహిళ లకు విద్యను అందించేందుకు పాఠశా లలను ప్రారంభించి విద్యను సమాన హక్కుగా మహిళలకు అందించేందుకు కృషిచేశారని తెలిపారు. ఈ క్రమంలో ఆసిఫాబాద్ జిల్లాను విద్యారంగంలో ముందంజలో ఉంచే విధంగా అందరూ సమిష్టిగా కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రాజేశ్వర్, జడ్పీటీసి అరిగెల నాగేశ్వర్‌రావు, ఎంపిపి అరిగెల మల్లికార్జున్, మార్కెట్ కమిటి చైర్మన్ గాదవేని మల్లేష్, బీసి సంక్షేమ సంఘం అధ్యక్షులు రుద్రనార్ రమేష్, మారుతి, మాలీ సంఘం నాయకులు ఆదే బాబపురావు, గుర్నులే మెంగాజి, గుర్నులే మారుతి, వివిధ కుల సంఘాల నాయకులు రేగుంట కేశవరావు, రజీ హైదర్, వసతి గృహాల వార్డెన్, మాలీ సంఘం ప్రతిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసులను సత్వరం
# పరిష్కరించే దిశగా చర్యలు

## జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

**ఆసిఫాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త :**



జిల్లాలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసులను సత్వరం పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో జిల్లా ఎస్‌పి సురేష్‌కుమార్‌తో కలిసి ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసులను ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి విజిలెన్స్ మానిటరింగన కమిటి సభ్యులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ,ఎస్టీ చట్టం కింద నమోదైన కేసుల సమగ్ర విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో పౌర హక్కుల దినోత్సవం జరిపి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ చట్టాలు ప్రభుత్వ పథకాల అమలుపై మానిటరింగ్ కమిటి సభ్యులు అధికారులతో కలిసి పర్యవేక్షించాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వమించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ పోలీస్ సబ్‌డివిజన్ల పరిధిలో నమోదైన కేసులపై సమీక్షించి త్వరితగతిన పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డీఓ రఆజేశ్వర్, డిఎస్పిలు శ్రీనివాస్, కరుణాకర్, షెడ్యూల్ కులాల కార్పొరేషన్ అధికారి సజీవన్, జిల్లా సంక్షేమ అధికారి సావిత్రి, మానిటరింగ్ కమిటి సభ్యులు రేగుంట కేశవరావు, మౌల్కర్ అశోక్, గోపాల్ నాయక్, వెంకటేష్, గణేష్ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడవాలి : బీఎస్పీ

**నిర్మల్, ప్రభాతవార్త :**

డాక్టర్ విశారదన్ మహారాజ్ బీఎస్పీ వందశాతం జ్యోతిరావుపూలే అడుగుజాడల్లో నడుస్తుందని నిర్మల్ జిల్లా బీఎస్పీ ప్రతినిధి ప్రవీణ్ మహారాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ట్యాంక్‌బండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం ముందు జ్యోతిరావుపూలే 197వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపనకై డాక్టర్ విశారదన్ మహారాజ్ 10,000 కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేస్తున్నారన్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో బ బడుగు, బలహీన వర్గాలకు విముక్తి మార్గం జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా బీఎస్పీ ప్రతినిధులు శ్రీనివాస్ మహారాజ్, సుధాకర్ మహారాజ్, శేఖర్ మహారాజ్, శంకర్ మహారాజ్ తదితరులు పాల్గొన్నారు.

# విక్రయాలు లేక వెలవెలబోతున్న కూరగాయాల షెడ్లు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోనే ప్రధాన కూరగాయల మార్కెట్‌లో ప్రత్యేకంగా నిర్మించిన షెడ్లు విక్రయాలు లేక వెలవెల బోతున్నాయి. రూ.80 లక్షలు వెచ్చించి షెడ్లు నిర్మించి ఆసక్తి ఉన్నవారికి కేటాయించారు. దుకాణాలు పొందని వారు మార్కెట్ పక్కన ఉన్న రోడ్డు పక్కల విక్రయిస్తుండడంతో కొనుగోలుదారులు మార్కెట్‌లోకి రాకుండా బయటే కూరగాయల కొనుగోలు చేస్తున్నారు. దీంతో షెడ్లలో ఉన్న వ్యాపారులు కూడా రోడ్డుపై విక్రయాలు చేస్తున్నారు

# మహత్మ జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు కృషిచేయాలి

## మాలీ సంక్షేమం సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



సామాజిక విప్లవకారుడు సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు జ్యోతిబాపూలే 197వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కాగజ్‌నగర్ మండలంలోని శివపూర్ బారెగూడ గ్రామంలో మాలీ కులస్థుల ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి పూలే విగ్రహాలను మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలీ సంఘం నాయకులు, మాలీ కులస్థులు, మహిళలు మంగళహారతులతో భారీ ర్యాలీ నిర్వహించి మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్‌రావును స్వాగతించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం లెండుగురె శ్యామ్‌రావు మాట్లాడుతూ జ్యోతిరావుపూలే ఈ సమాజంలో ఉన్నటువంటి కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేశారని, సతీసహగమానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాలీ సంఘం వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, పాల్గొన్నారు.

# రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

**నస్పూర్, ప్రభాతవార్త**

రాబోయే రోజుల్లో రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా తెలంగాణ రాష్ట్రానికి తలమానికమని, జల, అటవీ, బొగ్గు గనుల వంటి సహజ వనరులతో ఉన్న జిల్లా అని అన్నారు. గత నెల 16న బోథ్ నియోజక వర్గం పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన తన పాదయాత్ర ఉమ్మడి ఆదిలాబాద్‌లోని పలు నియోజకవర్గాల గుండా సాగుతూ నస్పూర్ పట్టణానికి చేరిందన్నారు. రాహుల్ గాంధీ మీద అన్యాయంగా అనర్హత వేటు వేశారని, రాహుల్ గాంధీకి మద్దతుగా ప్రజాస్వామ్య పరిరక్షణకు ఈ నెల 14న మంచిర్యాల జిల్లా నస్పూర్ పట్టణంలోని నిర్వహించ తలపెట్టిన జైభారత్ సత్యాగ్రహ సభకు ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లి ఖార్జున్ ఖర్గే, ఏఐసీసీ ప్రతినిధులు, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు నాయకులు హాజరవుతారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి, తీసుకున్న అప్పులపై సమగ్ర విచారణ జరిపిస్తామన్నారు.



భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ రెండు తోడు దొంగలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసిఆర్ దోపిడి చేశారని విమర్శించారు. మిషన్ భగీరథ పథకం ప్రజల గొంతు తడపలేకపోతుందన్నారు. మిషన్ భగీరథలో పెద్ద మొత్తంలో అవినీతి జరిగిందని ఆరోపించారు. టీఎస్పీఎస్సీతో పాటు గతంలో సింగరేణి క్లరికల్ పోస్టుల్లో కూడా పేపర్ లీకేజీలు చేసి వారికి అనుకూలంగా ఉన్న వారికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అధికారంలోకి వచ్చి, ఉన్న ఆస్తులను ప్రధాని మోడి అమ్మేస్తున్నారని, విభజన హామీల మీద ఎటువంటి ప్రకటన లేకుండా హైదరాబాద్ వచ్చి రాజకీయ ప్రసంగం చేసి వెళ్ళాడని, కేసిఆర్ కుటుంబం అవినీతిలో మునిగింది. అని చెబుతున్న ప్రధాని ఎందుకు విచారణకు ఆదేశించలేదన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో కట్టిన 8 మీడియా ఇరిగేషన్ ప్రాజెక్టుల కాలువలకు కేసిఆర్ ప్రభుత్వం మర

**-కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి పై సమగ్ర విచారణ జరిపిస్తాం**
**-ఈ నెల 14న జరిగే జై భారత్ సత్యాగ్రహ సభను విజయవంతం చేయాలి**
**-సింగరేణిలో ఎన్నికలు తక్షమే నిర్వహించాలి**
**-నియంతృత్వ పాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

మ్మత్తులు చేపట్టలేదన్నారు. నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన అసైన్డ్, మాన్యం భూములు లాక్కొని వాటిని కూడా ప్లాట్లు చేసి అమ్ముతున్నారని, కేసిఆర్ మాయలో పడి ఎవరైనా ప్రభుత్వ ఆస్తులు కొంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ఆస్తులు అన్ని వెనుకకు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి, రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ అజ్మతుల్లా, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, స్పోక్స్ పర్సన్ లోకేష్ యాదవ్, విజయ్, పిసిసి కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

దేశంలో మరే రాష్ట్రంలో లేని అభివృద్ధి, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని, ఉమ్మడి పాలనలో వెనుకబాటుకు గురైన తెలంగాణ ప్రాంతం ఇప్పుడు అన్ని రంగాల్లో ముందంజలో ఉందని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఓ కమ్యూనిటి హాల్‌లో నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొగన్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో మరే ఇతర రాష్ట్రంలోనూ అమలు కావడం లేదన్నారు. పొరుగు రాష్ట్రాలు సైతం తెలంగాణ



పథకాలు, పాలనవైపు చూస్తున్నాయన్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్ జిల్లా కేంద్రంలో విద్యా, వైద్య, ఆరోగ్య రంగాలలో గణనీయమైన ప్రగతి సాధించగలిగామని అన్నారు. దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వారు రెండవసారి ఎమ్మెల్యేగా గెలవరని ప్రతిపక్షాలు విమర్శించాయని, అయినా సీఎం కేసీఆర్ సహకారంతో దేవుని ఆశీస్సులతో ప్రజల దీవెనలతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచి రెండవసారి దేవాదాయశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి,



జిల్లాలో అనేక ఆలయాలను అభివృద్ధికి కృషిచేస్తున్నామని వివరించారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధి కోసం పరితపిస్తున్న కేసీఆర్‌ను మనమంతా మరోసారి ఆశీర్వదించాలని పిలుపు నిచ్చారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, ప్రతిపక్షాల మాటలను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతీ గడప గడపకు తీసుకువెళ్లాలని ప్రజలతో పథకాలపై చర్చిస్తూ వారిలో చైతన్యం తీసుకు రావాలని కోరారు. సీఎం కేసీఆర్ 9 ఏండ్లలో రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికే ఆదర్శంగా నిలిపారన్నారు. పొరుగు రాష్ట్రాలు సైతం తెలంగాణ పథకాలు, పాలనవైపు చూస్తున్నా యన్నారు. నిరంతరం రాష్ట్ర అభివృద్ధికోసం పరితపిస్తున్న కేసీఆర్‌ను మనమంతా మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. 8 ఏండ్లుగా కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని, ఇచ్చిన మాటకు కట్టుబడి బీజేపీ పాలన చేసిందా..? అని ప్రశ్నించారు. నల్లధనం తీసుకువచ్చి ప్రతీ ఒక్కరి అకౌంట్లలో రూ.15 లక్షలు వేస్తానని ప్రధాని మోదీ చెప్పారని, ఎవరికైనా వేశారా..? అని ప్రశ్నించారు. అదేవిధంగా నల్లధనాన్ని

**- అభివృద్ధిని ప్రతీ గడపకు తీసుకువెళ్లాలి**
**- ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్‌ను గెలిపించాలి**
**- ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా ఇంచార్జి గంగాధర్‌గౌడ్**
**- తరలివచ్చిన పార్టీ శ్రేణులు**
**- వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయం**

అరికట్టేందుకు పెద్దనోట్లను రద్దు చేశారని, నల్లధనం అరికట్టాడం ఏమో గాని సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు. పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచారని, రూ.400 ఉన్న వంటగ్యాస్ ఏకంగా రూ.1200 లకు పెంచారని మండిపడ్డారు. దేశానికి అన్నంపెట్టే రైతన్నల కడుపుకొట్టిందిమోదీ ప్రభుత్వంకాదాని అని నిలదీశారు. సీఎం కేసీఆర్ కుటుంబ సభ్యులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని, ఎన్నికల సమయంలో బీజేపికి తగిన గుణపాఠ: చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ ఇంచార్జి గంగాధర్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, నిర్మల్ పట్టణ బీఆర్ఎస్ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు పాఠశాలల్లో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలను టిజివిపి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ కొట్టూరి ప్రవీణ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతి బాపూల గొప్ప సంఘ సంస్కర్త బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాటయోధుడు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు. ప్రతీఒక్కరు మహాత్మా జ్యోతి బాపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల ట్రస్మా అధ్యక్షుడు చంద్రగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం అమలు చేయాలి

**-ఇంటి స్థలాలు లేదా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి**
**..తెలంగాణ ఎస్సీ ఎస్టీ జర్నలిస్టుల సంఘం**

**మంచిర్యాల, ప్రభాతవార్త**



మంచిర్యాల జిల్లా కేంద్రంలో వివిధ పత్రికలు, టివీ ఛనాల్లో దళిత జర్నలిస్టులు 50 మందికి పైగా పని చేస్తున్నారు. వారంతా ఏళ్ల తరబడి పనిచేస్తూ ఎటువంటి ఆర్థిక స్థోమత లేక ఉపాధి అవకాశాలు లేక పత్రకల్లో పని చేస్తూ కాలం వెళ్ళదిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తమ వార్తల ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా దళిత బంధు పథకం అమలు చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ఇది ఒక మంచి పథకం దళిత జర్నలిస్టులకు కూడా దళిత బధు పథకాన్ని వర్తింపజేసి అమలు చేయాలని కోరుతున్నారు. దీని ద్వారాదళిత జర్నటిస్టులను మంచిర్యాల జిల్లాలో ఆదుకోవాలని తెలంగాణ ఎస్సి, ఎస్టి జర్నలిస్టుల అసోసియేషన్ తరుపున మీకు విజ్ఞప్తి చేస్తున్నాము అదేవిధంగా ఏండ్ల తరబడి మంచిర్యాల జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాలలో పనిచేస్తున్న దళితులు ఇంటి స్థలాలు లేక ఇండ్లు లేక అద్దె భవనాల్లో ఉంటూ ఇబ్బందులు పడుతున్నారు కావున ఇండ్లు లేదా ఇంటి స్థలాలు ఇవ్వాలని లేదా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఒరగంటి సత్యం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల శ్రీధర్, జిల్లా కోశాధికారి కొండ శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పులేటి రవి, సంతోష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పదో తరగతి పరీక్షలు

**చింతలమానేపల్లి ,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఏప్రిల్ 3 నుండి ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలు మంగళవారం ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో చివరి రోజు మొత్తం 93 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సిన ఉండగా 93 మంది విద్యార్థులు హారయ్యారని, అలాగే కేజీబీవీ పాఠశాలలో మొత్తం 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 138 మంది హాజరు అయ్యారని, ఒకరు గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. ఎస్ఐ విజయ్‌కుమార్, ఏఎస్ఐ యాదవ్ ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు. కాగా జడ్పీ పాఠశాలలో సీఎస్‌గా దేవాజి, డీఓగా కల రమేష్, కేజీబీవీలో సీఎస్‌గా నానాజి, డీఓగా సత్యనారాయణలు వ్యవహరించారు. పరీక్షలు ముగియడంతో హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు తమ తమ ఇళ్లబాట పట్టారు.

## తేజాపూర్ గ్రామాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**నేరడిగొండ,ప్రభాతవార్త:**

మండలంలోని తేజాపూర్ గ్రామాన్ని మంగళవారం బోథ్ ఎమ్మెల్యే సందర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు గురుడకాపు సంఘం పెద్దలు పలు సమస్యలకు వినతి పత్రం అందజేశారు. గురుడ కాపు సంఘం భవనం నిర్మించడానికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే సీసీ రోడ్డు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, కుమారి సర్పంచ్ రాజు యాదవ్, తేజాపూర్ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్‌యాదవ్, భీమ్‌రెడ్డి పాల్గొన్నారు.

## రాష్టస్థాయి జిజ్ఞాసకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**

విద్యార్థులలో దాగివున్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు రాష్ట్ర కళాశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిజ్ఞాస అమలు చేస్తున్నారు. నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన నాలుగు అంశాలు రాష్టస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఆంగ్లం, చరిత్ర, వృక్షశాస్త్రం, రసాయనశాస్త్రాలలో చేపట్టిన పలు అంశాలు రాష్టస్థాయికి ఎంపికచేశారు. ఈనెల 15 నుంచి రాష్టస్థాయి పోటీలో ఎంపికచేసిన అంశాలను ప్రదర్శిస్తారు.

# ప్లాస్టిక్ వాడకంపై విద్యార్థులకు అవగాహన

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టనంలోని ఎస్పీయం ట్రైనింగ్ సెంటర్ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన స్పర్శ ఫౌండేషన్ ఎస్పీయం మరియు సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యూకేషన్ ఆద్వర్యంలో కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులకు ప్లాస్టిక్ వాడం వల్ల పర్యావరణంలో అనేక మార్పులు ప్లాస్టిక్ వలన అనారోగ్యాలకు కూడా దారితీస్తుందని ప్లాస్టిక్ వాడకం నిషేధం సమాజంలో రావాలని విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పేపర్ మిల్లు జనరల్ మేనేజర్ ఎంఎస్ గిరి మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం వల్ల ఎన్నో అనారోగ్యాలకు దారితీస్తుంది. ఇదే కాక పర్యావరణంలో అనేక మార్పులు చేర్పులు జరుగుతాయి దాని వలన ముందు ముందు చాలా ప్రమాదకరం కావున మీరందరూ చైతన్య వంతులు కావాలని ప్లాస్టిక్ నిర్మూళనకు అందరూ తప్పకుండా కృషిచేయాలని యువత జాగృతం కావాలని మీరందరూ ప్రజలను జాగృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీయం చీఫ్ మేనేజర్ రమేష్‌రావు, తుమ్మ రమేష్, సీఈఈ ప్రాజెక్టు ఆఫీసర్ విద్యభూషన్, వినల్, సుదీర్, అశోక్, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్‌టియూటీఎస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను పీఆర్‌టియూ టీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళుల ర్పించారు. అనంతరం పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబాపూలే గొప్ప సంఘసంస్కర్త అని, బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన వమనీయులు, బాలికల విద్య కోసం కృషిచేసిన దార్శనికుడు, సమాజనంలోని అనేక రుగ్మతలు రూపుమాపడానికి ఆయన చేసిన కృషి ఎనలేదనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్‌నగర్ మండల ప్రధాన కార్యదర్శి పత్తిపాక శ్రావన్‌కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పర్శ చంద్రశేఖర్, గణపురం సంపత్, పరికిపళ్ల రమణ, తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలీ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**కాగజ్‌నగర్, ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ మండలంలోని కోసిని గ్రామంలో మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలీ సేవా సంఘం నాయకులు జ్యోతిబాపులే విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు గోవింద్‌రావు పూలే అని అన్నారు. ఈ కారయక్రమంలో కాగజ్‌నగర్ పట్టణ పద్మశాలీ సేవా సంఘం అధ్యక్షుడు దాసరి వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు గడదాసు నారాయణ, బూర సమ్మయ్య, ఉపాధ్యాయులు పుట్ట దత్తాద్రి, వంగరి రవికుమార్, గౌరవ సలహాదారులు బంక వీరయ్య, గడదాసు శంకరయ్య, సంయుక్త కార్యదర్శులు దాసరి నారాయణ, సామల సదాశివ్, సహాయ కార్యదర్శి ఆడేటి రమేష్, కొడం గంగాధర్, వార్డు ఇంచార్జిలు సింగం శ్రీనివాస్, చిందం అశోక్, బూర కుమార్, బొల్లు చంద్రమౌళి, ఎనగంటి రంగ స్వామి, ఈగ రాజేష్, తదితరులు పాలొల్గొన్నారు.

## విక్రయాలు లేక వెలవెలబోతున్న కూరగాయాల షెడ్లు

**నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :**



నిర్మల్ జిల్లా కేంద్రంలోనఇ ప్రధాన కూరగాయల మార్కెట్‌లో ప్రత్యేకంగా నిర్మించిన షెడ్లు విక్రయాలు లేక వెలవెల బోతున్నాయి. రూ.80 లక్షలు వెచ్చించి షెడ్లు నిర్మించి ఆసక్తి ఉన్నవారికి కేటాయించారు. దుకాణాలు పొందని వారు మార్కెట్ పక్కన ఉన్న రోడ్డు పక్కల విక్రయిస్తుండడంతో కొనుగోలుదారులు మార్కెట్‌లోకి రాకుండా బయటే కూరగాయల కొనుగోలు చేస్తున్నారు. దీంతో షెడ్లలో ఉన్న వ్యాపారులు కూడా రోడ్డుపై విక్రయాలు చేస్తున్నారు

## వ్యవసాయ రంగంలో యువతకు ఉపాధి అవకాశాలు

**పెంబి, ప్రభాతవార్త :**



వ్యవసాయ రంగంలో యువత ప్రవేశంతోనే త్వరితగతిన మార్పులు సాధ్యమని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్‌కుమార్ తెలిపారు. మంగళవారం రోజున లోత్‌రై తాండాలో సర్పంచ్ సాంకి బాయి ఆధ్వర్యంలో గ్రామంలోని యువ రైతులు, యూత్ కమిటి సభ్యులకు ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం రైతులు అవలంభిస్తున్న సాంప్రదాయ వ్యవసాయం నుంచి సాగు పద్ధతులు నూతన ఒరవడిని అందుకోవాలంటే చదువుకున్న యువత తప్పనిసరిగా వ్యవసాయ రంగంలో రాణించాలని సూచించారు. గ్రామంలో పట్టభద్రులైన యువరైతులు, యూత్ సొసైటి సభ్యులు ఒక సంఘంగా ఏర్పడి ఎరువులు, విత్తనాలు, పురుగుల మందుల షాపులు పెట్టుకోవడం ద్వారా ఉపాధినఇ పొందవచ్చని తెలిపారు. అలాగే వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా గ్రామాల్లో కస్టమ్ హైరింగ్ సెంటర్ల ద్వారా వ్యవసాయ యంత్రాలు, పనిముట్లను రైతులకు అద్దెకు ఇవ్వడం ద్వారా సంవత్సరానికి 2 నుంచఇ 4 లోల వరకు ఆదాయాన్ని పొందవచ్చని సూచించారు. వ్యవసాయ రంగంలో యువతకు చాలా ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఆసక్తిగలిగిన యువ రైతులు తమని సంప్రదిస్తే సంబంధిత ట్రైనర్స్‌తో రైతువేదికలో అవసరమైన వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాంకిబాయి, సిర్పూర్ పేపర్‌మిల్లు ప్రతినిధి నరేంధర్, సిఆర్‌డి సంస్థ ప్రతినిధి మహేంధర్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే జయంతి వేడుకలు

**కమాన్‌పూర్, ప్రభాతవార్త.**



మహాత్మ జ్యోతి రావు పూలే 197వ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పొన్నం నవీన్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అందరూ మహాత్మ జ్యోతి రావు పూలేదంపతుల స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కోలేటి చంద్రశేఖర్, జిల్లా కార ్యదర్శి కాస రవి, మండల ఉపాధ్యక్షులు తోట రాజ్‌కుమార్, మేడగోని శ్రీనివాస్, జంగపల్లి లక్ష్మణ్, నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గుంజపడుగు రవి, బంగారు మహేష్, బైరి సది, భూంపల్లి ఒదెలు, పెద్ద శ్రీనివాస్, గన్నవరపు రవి , గీతా గోవిందం, శ్రీనివాస్, బంగారు గట్టయ్య తదితరులున్నారు.

## నేడు చింతగూడలో వికలాంగుల బస్‌పాస్ మేళా

**కాగజ్‌నగర్ రూరల్, ప్రభాతవార్త :**

కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామంలో బుధవారం వికలాంగులకు ఉచిత బస్‌పాస్ మేళా నిర్వహించడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి హరీష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామంలోని వికలాంగులు తమ ఆధార్‌కార్డు, ఫోటో వెంట తీసుకుని రావాలని అన్నారు. అర్హులైన వికలాంగులందరికి బస్సు పాస్ ఐడీ కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని బీఎస్పి పార్టీ కార్యాలయంలో సిర్పూర్ నియోజకవర్గ బీఎస్పి పార్టీ ఇంచార్జి అర్షద్ హుస్సేన్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిబాపులే అస్పృశ్యతను, అంటరానితనాన్ని ఎండగట్టిన గొప్ప సంఘ సంస్కర్త, బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి పాటుపడిన దినజన బంధావుడు నవజమాస స్థాపనలో భావితరాలకు నిత్యస్ఫూర్తి ప్రదాతగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు కొండ రాం ప్రసాద్, కాగజ్‌నగర్ పట్టణ అధ్యక్షుడు నక్క మనోహర్, నాయకులు శోభన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలు

**పెంబి, ప్రభాతవార్త :**

కుభీర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



కుభీర్ మండల తహసిల్దార్ బి.విశ్వంబర్ మాట్లాడుతూ గొప్ప సంఘ సంస్కర్త బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాటయోధుడు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తి మహాత్మాజ్యోతిబాపూలే అన్నారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో మహాత్మాజ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన దేశానికి చేసినసేవలను గుర్తుచేశారు. ప్రతీఒక్కరు మహాత్మాజ్యోతిబాపూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బి.విశ్వంబర్, గిరిదవార్ వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్, వీఆర్ఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిబాపూలే సేవలు మరువలేనివి

**ముధోల్, ప్రభాతవార్త :**

పేద ప్రజల ఆశాజ్యోతి మహాత్మాజ్యోతిబాపూలే సేవలు మరువలేనివని ముధోల్ సర్పంచ్ వెంకటాపూర్ రాజేంధర్ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామపంచఆయతీ కార్యాలయంలో మహాత్మాజ్యోతిబాపూలే చౌక్‌లో నయాబాది నాగార్జున నగర్‌లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతి వేడుకల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామ సర్పంచ్ రాజేంధర్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిషలు పోరాడిన మహనీయుడు పూలే అని, ఆయన జాతికి చేసిన సేవలను గుర్తుచేసుకోవాలన్నారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి అనేక ఉద్యమాలతో ప్రజలలో చైతన్యం తెచ్చిన మహాయోధుడన్నారు. అగ్రవర్ణాల అణచివేతనుంచి విముక్తి పొందాలనే జ్ఞానామే మార్గమని ప్రజలకు చదువుబాటలు వేయించిన గొప్ప సామాజిక వేత్త అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సంజీవ్‌కుమార్, గ్రామపంచాయతీ ఈవో పవన్‌కుమార్, బిజెపి నాయకఉలు తాటివార్ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది నాగార్జున నగర్ అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు రాహుల్ శృంగారే, కాలనీవాసులు రాందాస్, దావేన, పున్నం కుమార్, కిరణ్ గజ్‌భరే, భిక్షపతి, అజయ్‌వాగ్మారే, మోచి సంఘం అధ్యక్షుడు భూమన్న, జిల్లా యూత్ అధ్యక్షుడు సురేష్, సలహాదారులు జి.సాయిలు, రవి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.